నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
సోమవారం 28 ఆగస్టు 2023

గోవింద్‌పేట్‌లో మల్లన్న దేవునికి అభిషేకాలు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్‌పేట్ గ్రామ వీడిసి ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న దేవునికి గంగాజలంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మల్లన్న స్వామికి నైవేద్యాలు వేశారు. కార్యక్రమంలో వీడిసి చైర్మన్ లింగారెడ్డి, సుభాష్, సాయి రెడ్డి ,గంగాధర్, కుమ్మరి సాయన్న విడిసి సభ్యులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో వి డి సి నిర్విరామ సేవలు చేయడం అభినందనీయమని గ్రామ ఉప సర్పంచ్ బండమీది జమున గంగాధర్, ఎంపీటీసీ రాజ్ కుమార్ ,సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్ అన్నారు.



పాల్గొన్న వీడీసీ సభ్యులు, గ్రామస్తులు

చట్టసభలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

చట్టసభలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలని, నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ మత్స్యకారులకు చెరువుల సొసైటీలో సభ్యత్వాలు ఇవ్వాలని, బీసీ డి నుండి ఏ లోకి చేర్చాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోవాల్సిందిగా రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్‌ను జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్ ముదిరాజ్ కోరారు. ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చేర్మెన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అధ్యక్షన హైదరాబాద్ లో మినిస్టర్ క్వాటర్స్ క్లబ్ హౌజ్‌లో రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్షుల సమావేశం పాల్గొన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి గ్రంధాలయ చైర్మన్ రాజేశ్వర్ ముదిరాజ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బిక్షపతి ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

- ఓటరుగా నమోదుకు ప్రత్యేక శిబిరాలు
- మార్పులు, చేర్పులకు అవకాశం
- వినియోగించుకోవాలని కలెక్టర్ సూజన

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం కీలకమని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. అర్హులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు, ఓటరు కార్డు ఉన్న వారిలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించేందుకు వీలుగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. కావుననీ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా ఆదివారం మాచారెడ్డి, పల్వంచ, భవాని పేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతెన్నులను, ఓటరు జాబితాలను పరిశీలించారు. బిఎల్‌ఓల వద్ద గల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల వివరాలను పరిశీలించారు. ప్రత్యేక శిబిరంలో ఇప్పటి వరకు ఎంత మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నదీ, ఫారమ్ - 6, 8 ఎన్ని వచ్చాయని ఆరా తీసారు. ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.



పోలింగ్‌బూత్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో లిస్టు పరిశీలిస్తున్న కలెక్టర్

చనిపోయిన ఓటర్లు గాని ఉన్నట్లయితే వారి మరణ ధృవీకరణ పత్రం లేదా వారు మరణించినట్లుగా ఫామ్-7 లో నమోదు చేసి ధృవీకరించి పంపించాలని తెలిపారు. ఒకే ఇంటి నెంబరుపై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే స్వయంగా వెళ్లి పరిశీలించాలని, ఫోటో కరెక్షన్, డబల్ ఎంట్రి, ఇతర పొరపాట్లు లేకుండా సరిచేయాలని తెలిపారు. జాబితాలో మార్పులు, చేర్పులకు మరో అవకాశం లేనందున ఈ క్యాంపేయిన్ ల ద్వారా పోలింగ్ బూత్ పరిధి లోని అర్హులైన ప్రతి ఓటరు వివరాలు పక్కాగా ఉండేలా చూడాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలను వచ్చే నెల 2, 3 తేదీల్లో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక శిబిరాల రోజులలో జిల్లాలోని 791 పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని అన్నారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం- 6, సవరణలు, మార్పులు, చేర్పులకు ఫారం 8, తొలగింపునకు ఫారం 7 ను వినియోగించుకోవాలని సూచించారు .

ఆయా ఫారాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రత్యేక ఓటరు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిది పరిశీలించుకొని, పెరు లేకపోయినా, తప్పులున్నా వెంటనే సంబంధిత ఫారాలు నింపి బి.ఎల్.ఓ లకు అందజేయాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే కీలకమని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

మానవతా సదన్ పిల్లలకు
'అమ్మ'గా చేయూతనందిస్తా

- బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మానవతా సదన్‌కు రాకముందు తనకు నలుగురు పిల్లలు ఉండేవారని, ఇప్పుడు మానవతా సదన్ పిల్లలంతా తన పిల్లలేనని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమేర్ సతీమణి ఆయేషా అన్నారు. సదన్ పిల్లలకు "అమ్మ"గా చేయూత నందిస్తానని, ఇక నుంచి నర్సింగ్ చదివే అమ్మాయిలకు ఫీజు ఇతరత్రా అయ్యే ఖర్చులు తానే భరిస్తానని తెలిపారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవతా సదన్‌లో ఆయేషా ట్రస్ట్ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమేర్ సతీమణి ఆయేషా జన్మదినాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం ఆయేషా ట్రస్ట్ నిర్వాహకులు అన్నదానం నిర్వహించి, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. మానవతా సదన్ కేర్ టేకర్ అందే రమేష్, సుధాకర్ సదన్ గురించి క్లుప్తంగా వివరించారు. పిల్లలు డ్రాయింగ్స్, గ్లాస్ పెయింటింగ్, తదితర వస్తువులను ఆమె పరిశీలించి విద్యార్థుల కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవతా సదన్ లో ఉన్న పిల్లలందరికీ జన్మదిన కానుకగా బట్టలను కుట్టిస్తానని, అదేవిధంగా నర్సింగ్ చదివే అమ్మాయిలకు ఫీజులు తదితర ఖర్చులన్నీ భరిస్తానని హామీ ఇచ్చారు. మానవతాసదన్‌లో తన జన్మదినాన్ని నిర్వహించుకోవడం సంతోషదాయక మని, తనకు సమయం ఉన్నప్పుడు మానవతాసదన్‌ను సందర్శించి పిల్లలకు కావాల్సిన సహాయ సహకారాలన్నీ అందిస్తానని ఆమె అన్నారు. మానవతా సదన్ పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ రూరల్ మండల అధ్యక్షులు ఆమీర్ ఖాన్, నవీపేట్ యూత్ ప్రెసిడెంట్ సాయి కుమార్ గౌడ్, ఆయేషా ట్రస్ట్ యూత్ ప్రతినిధి ముబీన్, జుబేర్, ఉమర్ ఫారుక్ , అజీజ్ ఖాన్, ఇమ్రాన్, టిల్లు, ఫసి, నాగపూర్ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,సంతోష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సదన్‌లో పిల్లలతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించుకున్న ఆయేషా ఫాతిమ

నేడు, రేపు శిక్షణా తరగతులు

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్



మాట్లాడుతున్న వెంకటేష్

నవతెలంగాణ-నిజామాబాద్

తెలంగాణ రైతు సంఘం జిల్లా శిక్షణా తరగతులు నేడు, రేపు నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ తెలిపారు. ఆదివారం నగరంలోని యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో భవిష్యత్‌లో ప్రభుత్వ పథకాలు, సంఘం నిర్మాణం, రాబోయే రోజుల్లో రైతుల సమస్యలపై పోరాటాలపై చర్చించనున్నట్టు తెలిపారు. కావున శిక్షణా తరగతులకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం గంగాధర్ అప్ప, సాయిబాబు, శర్మ, తదితరులు పాల్గొన్నారు

వర్గీకరణ జోలికొస్తే చంద్రబాబు గతే పట్టిస్తాం

మాల మహానాడు ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్ టౌన్

రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీల (షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు) వత్తాసుపలికే కాంగ్రెస్ పార్టీకి గతంలో చంద్రబాబుకు పట్టించిన గతే పడుతుందని మాల మహానాడు బోధన్ డివిజన్ అధ్యక్షులు మదాస్తు శ్రవణ్ కుమార్ అన్నారు. మాల మహానాడు బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో టీపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకుడు యాపరు సత్య నారాయణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు భాజపా, కాంగ్రెస్ పార్టీలు కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణ బూటకాన్ని తెరమీదకు తేవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణను నెత్తిన పెట్టుకొని మాలలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. 1999లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రభుత్వపరంగా ఆర్డినెన్స్ జారీ చేసి రాష్ట్రంలో ఉన్న మాలలకు విద్యా ఉద్యోగ పరంగా తీరని అన్యాయం చేశారని నీరడి రవి గుర్తు చేశారు. ఈ అంశాన్ని సవాల్ చేస్తూ అప్పట్లో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు నాయకత్వంలో హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత ఎస్సీల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీలను వర్గీకరించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం లేదని 2004 నవంబర్ 20న దేశ న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పునిచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వర్గీకరణ అంశాన్ని లేవనెత్తకపోతే తమ రాజకీయమనగడ లేదని భావించిన పార్టీలు న్యాయస్థానాల తీర్పులను ధిక్కరిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో గత 20 ఏళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్, భాజపా పార్టీలు వర్గీకరణ అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దళితుల జోలికొస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని నీరడి రవి, మదాస్తు శ్రవణ్ కుమార్,మచ్చురి దేవేందర్, హెచ్చరించారు. ఇప్పటికైనా ఆ పార్టీలు తీరు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో మాలలు సంఘటితంగా ఆ పార్టీలను కనుమరుగు చేయక తప్పదని అన్నారు.

సీఎం కేసీఆర్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

బీజేపీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాపూరావు

పట్టణంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణాలో 10 సంవత్సరాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఐదు శాసనసభ నియోజకవర్గాలలో బిజెపి అభ్యర్థులు గెలుస్తారని మహారాష్ట్రలోని వని ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాపూరావు అన్నారు. పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ఆదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్‌తోపాటు జిల్లా ప్రజలు ఒకసారి బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే మంచి సుపరిపాలన అందిస్తామన్నారు. రాజకీయాల్లో డబ్బు సంపాదించడం ముఖ్యం కాదని ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలతోపాటు శాసనసభ ఎన్నికలు జరిగే మరో నాలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో 17 రాష్ట్రాల నుంచి ఎమ్మెల్యేలు వారం రోజులపాటు పర్యటిస్తున్నారన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అన్ని వర్గాల ప్రజలు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, మహిళలు, రైతులు, యువకులతో కలిసి మాట్లాడినట్లు వివరించారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయలేదన్నారు. ఎమ్మెల్యే ర్యాలీలో పట్టణంలో విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులు, రోడ్డు, డివైడర్లపై ఫ్లెక్సీలు, పార్టీ రంగును వేయడం చట్ట విరుద్ధమన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో ఆర్మూర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం 400బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి అల్జాపూర్ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకుడు పైడి రాకేష్ రెడ్డి, నియోజకవర్గ నాయకురాలు విజయభారతి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందాపూర్ రాజేష్, మారంపల్లి గంగాధర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతల శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు ఉదయ్, రోహిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నేడు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్సీ పర్యటన

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి పర్యటిస్తారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాల్లో వారు పాల్గొంటారని పేర్కొన్నారు. చౌట్ పల్లి నుండి జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ వరకు రూ.7.48 కోట్లతో సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్ బిటి రోడ్డుగా విస్తరణ పనులకు, రూ. 21 లక్షలతో చేపట్టనున్న సొసైటీ గోదాం, రూ. ఆరు లక్షలతో గ్రంథాలయం భవన నిర్మాణం, రూ.50 లక్షలతో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. మండల కేంద్రంలో మండలానికి నూతనంగా మంజూరు అయిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) తరగతుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. లెర్నింగ్ లైసెన్స్ కి అప్లై చేసిన సుమారు 1200 మందికి లైసెన్స్ పత్రాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొంటారు. నాగపూర్ గ్రామంలో ఎఫ్.డి.ఆర్ నిధులు రూ.45 లక్షలతో ఉప్లూర్ నుండి నాగపూర్ రోడ్డు మరమ్మతులు పనులకు, ఎంఆర్ఆర్ నిధులు రూ. 60 లక్షలతో కమ్మర్ పల్లి నుండి నాగపూర్ అప్రోచ్ బిటి రోడ్ పునరుద్ధరణ పనులకు, రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం పనుల శంకుస్థాపన తోపాటు గ్రామంలో రూ.8 లక్షలతో ఎస్సీ సంఘం, రూ.5 లక్షలతోయాదవ సంఘం, రూ. 5 లక్షలతో ముదిరాజ్ సంఘం, రూ.5లక్షలతో కుర్మ మల్లన్న స్వామి దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌కు స్థలం కేటాయింపు

- స్పైస్ పార్క్ లో కేటాయించాల్సిన స్థలాన్ని పరిశీలించిన మంత్రి

నవతెలంగాణ-వేల్పూర్

వేల్పూర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పసుపు (టర్మరిక్) ఆధారిత పరిశ్రమ(ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్) ఏర్పాటు కోసం వేల్పూర్ స్పైస్ పార్క్ లో కేటాయించాల్సిన స్థలం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎకరం స్థలం కేటాయిస్తూ మార్కింగ్ చేయాలని ఆర్డీఓ వినోద్, వేల్పూర్ తహసీల్దార్ ను ఆదేశించారు.

స్వయంగా వచ్చి స్థలాన్ని పరిశీలించి, అక్కడి నుండే స్థలం కేటాయింపుపై అధికారులకు ఆదేశాలు ఇచ్చినందుకు మహిళా సమాఖ్య సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని, ప్రభుత్వ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని మంత్రి వారికి భరోసా కల్పించారు.



స్థలం పరిశీలిస్తున్న మంత్రి వేముల

16,500 టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,500 టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ పిడి ఎస్‌యూ కమిటీ నాయకులు శివ సాయి, రవీందర్,అక్షయ్ డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16,500 పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 5000 పోస్టులను భర్తీ చేస్తున్నారని అన్నారు. డీఎస్సీ కోసం 4 లక్షల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా లక్షలు వెచ్చించి నిరుద్యుగులు కోచింగ్ లు తీసుకుంటున్నారని, ఎన్నికల సందర్భంగా నామమాత్రంగానే పోస్టులు భర్తీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రవీందర్, శివ సాయి అక్షయ్, ఆకాష్, రామకృష్ణ, రాకేశ్, రాకేశ్, హనుమన్లు, రాము, తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని సుదర్శన్‌నగర్ తాండకు చెందిన డివైసి యూత్ సభ్యులు, ముచ్కూర్ గ్రామానికిచెందిన 50 మంది యువకులు ఆదివారం సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. బాల్కొండ నియోజకవర్గంలో సునీల్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి కాంగ్రెస్ పార్టీ గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తామని పార్టీలో చేరిన వారు అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య, కుంట రమేష్, గోపాల్‌నాయక్, యూత్ అధ్యక్షుడు అవినాష్, కరాడి రాజు, పల్లె శేఖర్, సేవాలాల్, లింబాద్రి, రంజిత్, సంతోష్ తదితరులున్నారు.

జాతి రత్నాలు ఫేమ్ 'చిట్టి' సందడి



మాట్లాడుతున్న ఫరా అబ్దుల్లా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జాతి రత్నాలు ఫేమ్ సినీనటి ఫరా అబ్దుల్లా (చిట్టి) ఇందూరులో సందడి చేసింది. చిట్టి చిట్టి అంటూ అభిమానులు సెల్ఫీలతో హోరెత్తించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మానియా సెలూన్‌ను సినీనటి ఫరా అబ్దుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫరా అబ్దుల్లా మాట్లాడుతూ నిజామాబాద్ కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ప్రాంతానికి ఒక విశేషం ఉంటుందన్నారు. నిజామాబాద్ నగరానికి కూడా చాలా ప్రత్యేకంత ఉందన్నారు. అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానియ సెలూన్ సిద్ధ కార్తీక్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా సాగితే ఏదైనా సాధించొచ్చు

- డైట్ ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగితే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని డైట్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో నిజామాబాదు నగరంలోని ఓ హెూటల్ లో ట్రైన్ ద ట్రైనర్స్ వర్క్ షాప్ నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి డైట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ముఖ్యాతిథిగా హాజరై ప్రసంగించారు. రెండు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నేర్పడం ద్వారా వారిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని శిక్షణకు హాజరైన వారికి సూచించారు. ఇంపాక్ట్ శిక్షణలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన శిక్షణార్థులు పాల్గొనగా వారికి ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఇంపాక్ట్ కోఆర్డినేటర్ నక్క నవీన్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ లాబిషెట్టీ మహేష్,నిర్వాహకులు మహేందర్, వెంకటేష్, ఫణీంద్ర, నయన్, జిల్కర్ విజయానంద్ పాల్గొన్నారు.

13వ వారం స్వచ్ఛ కాలనీ కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ఆదివారం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఆదివారం తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా 13వ వారం కాలనీ వాసులు రోడ్ నంబర్ 8 లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు కాలువలలో పూడిక తొలగించి శుభ్రం చేశారు, పిచ్చి మొక్కలను, పొదలను తొలగించారు, ముళ్ళ చెట్లను కొట్టేశారు. పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు, జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, ప్రధాన కార్యదర్శి బి. కమలాకర్, ఉపాధ్యక్షులు సుంకే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కొంతం రాజు, కార్యవర్గ సభ్యుడు అబ్దుల్ ఆవేజ్, కాలనీ పెద్దలు సదమస్తుల గణపతి, ఎర్ర భూమయ్య, ఎల్.టి.కుమార్, పి ఈ ఎస్ ఆర్ ఎస్ పి డి ఈ గణేశ్, బొల్లు జీవన్, భాజన్న తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ కాంగ్రెస్

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి గ్రామంలో ఆదివారం పల్లె-పల్లెకు, గడగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ...తొమ్మిదిన్నరేళ్లలో పాలనలో బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అవినీతి రహిత పాలన అందించి నిజమైన అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారంలో హామీఇచ్చారు. అంతకుముందు పార్టీ కార్యాలయంను కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, జైడి చందా రవి రెడ్డి, చిన్నారెడ్డి, ఏలేటి మల్లారెడ్డి, పోల ప్రవీణ్, లోక సుభాష్, ప్రశాంత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

- పశుమిత్రలు వెట్టి చాకిరీ చేస్తున్న సమస్యలను విస్మరించడం సరికాదు
- సిఐటీయు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పశు మిత్రులను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని పశుమిత్రులు వ్యక్తి చాకిరి చేస్తున్న వారి సమస్యలను విస్మరించడం సరైన పద్ధతి కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అత్యంత కీలకమైన పాడి పరిశ్రమ బాగోగులు చూసే పశుమిత్రల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉన్న ఈ తరుణంలో పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించాలని, కనీస వేతనం చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లో చురుకుగా ఉన్న సభ్యురాలిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చి పశుమిత్రగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,500 మందిని నియమించిందన్నారు. పశువులకు వైద్య సేవలు అందిస్తూ పశు పోషణపై అవగాహన కల్పిస్తూ పశు ఉత్పత్తుల మార్కెటింగ్, పశువుల బీమా మొదలైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. పశు గణన కోసం పశువులకు ట్యాగులు, నట్టల మందు, వాక్సినేషన్ చేస్తూ పశువుల ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ ఉంటారని అన్నారు. పశుమిత్రలకు ప్రభుత్వం ఎలాంటి వేతనం గానీ, పని భద్రత గానీ కల్పించకపోవడం సరైనది కాదని చెప్పారు. పశుమిత్రల పనికి తగిన వేతనం, గుర్తింపు కార్డులు, యూనిఫాం, గ్లౌజులు, మాస్కులు, మందులతో కూడిన కిట్ ఇవ్వాలని అన్నారు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, పని భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. కృత్రిమ గర్భధారణ శిక్షణ (ఎఐ) పశుమిత్రలందరికీ ఇవ్వాలని, సబ్సిడీపై ఎలక్ట్రిక్ బైకులు ఇవ్వాలన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు, మౌనిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నూర్జహాన్

డివైడర్‌ను ఢీకొని ఒకరి మృతి

- మరొకరికి గాయాలు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని నడిపల్లి గ్రామ శివారులోని వాహనాల షోరూమ్ వద్ద ఆదివారం ప్రమాద వశాత్తూ డివైడర్ను ఢీకొని ఒకరు మృతిచెందగా ఇంకొకరు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన ఆనంతోజు శ్రీనివాస్ (43) ఆయన స్నేహితుడు సురేష్ తో కలిసి ద్విచక్ర వాహనంపై డిచ్‌పల్లికి పని నిమిత్తం వచ్చి తిరిగి నిజామాబాద్ కు వెళ్తున్నాడు. మార్గ మధ్యలోని నడిపల్లి గ్రామ శివారులోని స్కోడా వాహనాల షోరూం దగ్గర రోడ్ డివైడర్‌ను ప్రమాద వశాత్తూ ఢీ కొనడంతో శ్రీనివాస్ అక్కడిక్కడే మృతి చెందాడు. సురేష్ కి తీవ్ర గాయాలైనట్లు మృతిని తమ్ముడు ఆనంతోజు ప్రసాద్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మార్చురీకి తరలించినట్లు ఎస్సై మాహేష్ తెలిపారు.

ధర్మ సమాజ్ పార్టీ పాదయాత్ర



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సుమన్ మహారాజు

నవతెలంగాణ-బాల్కొండ

డా. విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఆదివారం ధర్మసమాజ్ పార్టీ పరిచయ కార్యక్రమ పాదయాత్రను మండల కేంద్రంలో డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు సుమన్ మహారాజు జెండా ఊపి ప్రారంభించారు. బీసీ, ఎస్సి, ఎస్టిల రాజ్యస్థాపనకు నియోజకవర్గంలో 93 శాతం ఉన్న ప్రజలకు ఓటు చైతన్యం, రాజకీయ చైతన్యం, మహనీయుల మార్గాన్ని వారి త్యాగాలను తెలియజేస్తూ పాదయాత్రలో వివరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రేమ్ మహారాజ్, వివిధ మండలాల డి.ఎస్.పి పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్, ఉమేష్, మహేష్, సతీష్, నిశాంత్, ఆత్మ గౌరవ్, రాజేందర్,క్రాంతి కిరణ్, భీంగల్ నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసం ఆరాటపడిన నాయకుడు వేముల సురేందర్ రెడ్డి

- వేముల సురేందర్ రెడ్డికి ఘన నివాళ్లు


నివాళ్లు అర్పిస్తున్న మంత్రి

నవతెలంగాణ-వేల్పూర్

రైతు నాయకుడు వేముల సురేందర్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, పలువురు రైతు నాయకులు, అభిమానులు ఆదివారం ఘనంగా నివాళ్లు అర్పించారు. మండలకేంద్రంలోని సురేందర్ రెడ్డి స్మృతివనంలో పుష్పాంజలి ఘటించారు. అనంతరం వేల్పూర్ ఎక్స్ రోడ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వరాష్ట్ర కాంక్షతో ఆది నుండి కేసిఆర్ వెన్నంటే ఉండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పనిచేశారని, టిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షుడుగా ఉంటూ రైతులను సంఘటితం చేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆయన ఆలోచనలు ఎప్పుడూ రైతు బాగుకోసమే ఉండేవని, రైతులకు ఇంకా ఏదైనా చేయాలని ఆరాటపడేవారని అన్నారు. సీఎం కేసిఆర్ ఆశీర్వాదంతో తన తండ్రి ఆశయాలు కొనసాగిస్తానని మంత్రి తెలిపారు. తన చివరి శ్వాస వరకు రైతు సంక్షేమం కోసమే ఆరాటపడిన గొప్ప నాయకుడు వేముల సురేందర్ రెడ్డి అని రైతునేత కోటపాటి నర్సింహనాయుడు ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా వేముల ప్రశాంత్ రెడ్డి రైతుల కోసం చెక్ డ్యాం లు నిర్మించి, ప్యాకేజీ 21 ద్వారా కాళేశ్వరం జలాలు రప్పించి బీడు భూములను పచ్చని పైరులతో కళకళలాడెలా చేశారని పలువురు కొనియాడారు. తండ్రి ఆశయాలను తన కుమారుడు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆయనకు ఎప్పుడూ వెన్నంటి ఉంటామని వారు పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, రైతులు, అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-ముప్కాల్

అభివృద్ధిని చూసి గెలిపించాలని మంత్రివేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముప్కాల్ పాత జాతీయ రహదారికి అనుకోని దులగుట్ట ఆదిమల్లన్న ఆలయం వరకు బిటి రోడ్డు నిర్మాణం కోరకు రూ.కోటి 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా ఆ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని గాంధీ చౌక్ నుంచి పెద్దవాగు వరకు వయా కొత్తపల్లి మీదుగా సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్‌గా ఆర్ అండ్ బీ రోడ్డు మార్చుట కోరకు రూ.3 కోట్ల 85 లక్షలు, రోడ్డు పనుల విస్తీర్ణంలో భాగంగా సెంట్రల్ లైటింగ్, డ్రైన్స్ నిర్మాణానికి రూ.2 కోట్ల 10 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో తిరిగి మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీల ఆరాటం, ఆత్రుత తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. గత 10 ఏళ్ల కాలం నుంచి కేంద్రంలో బీజేపీ, ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కంటే ముందు కాంగ్రెస్ పాలించిన రాష్టానికి ఏంచేసిందో ప్రజలు గమనించాలన్నారు.

కార్యక్రమాల సరళి అనంతరం మంత్రి నేరుగా వేల్పూర్ కు వెళ్లారు. అక్కడ ముప్కాల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన కుల సంఘాల నిర్మాణాలకు మంజూరైన నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఆయా గ్రామ కుల సంఘాల సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, జిల్లా, మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, ఉప సర్పంచులు, తహశీల్దార్ వనజ రాణి, ఎంపీడీవో దామోదర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో భరత్ చంద్ర, నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేముల


మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా


హాలు నిర్మాణం కోసం భూమిపూజ చేస్తున్న దంపతులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

శ్రీ భూనాల సమేత బంగార వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గడ్డం రాధా చరణ్ రెడ్డి నివేదిత రెడ్డి దంపతులు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని పడకల్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర ఆలయం ఆవరణలో కీర్తిశేషులు గడ్డం శ్రీనివాస్ కుమారుడు రాధా చరణ్ రెడ్డి తమ సొంత ఖర్చులతో హాలు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆలయ ఆవరణలో గార్డెనింగ్ కోసం తమ సొంత ఖర్చులతో 5 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో గార్డెనింగ్ కోసం అవసరమైన నిధులను సమకూర్చానని తెలిపారు. ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఈగ సందీప్, అబ్బగోని రవి గౌడ్, బక్కన్న నర్సారెడ్డి, భూపతి, సాయి రెడ్డి, అశోక్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

నవతెలంగాణ-ముప్కాల్

జడ్పీటీసీ నిధులతో మండల కేంద్రంలో నూతన బోర్ వెల్ పనులను జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి గ్రామస్తులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. మండలకేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణంవద్ద నీటి సౌకర్యం కోసం బోరు వేయించారు. ఈ సందర్భంగా రిటైర్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు జడ్పీటీసీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు పద్మ, రిటైర్డ్ డీపీవో గడ్డల సంజీవ్, కబడ్డీ గంగాధర్, కో అప్షన్ సభ్యులు మునిరొద్దీన్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు విజయ్, సెక్రటరీ బద్దం అశోక్ రెడ్డి, టి.సాయన్న, కిషన్, రిటైర్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పుష్పనాథ్, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రవేశపెడితే లబ్దిచేకూరేది

- ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్

నవతెలంగాణ-బాల్కొండ

రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన పథకం ప్రవేశపెట్టి ఉంటే రైతులకు చాలా లబ్ది చేకూరేదని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుతం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమైందని కర్ణాటక రాష్ట్ర నిప్పని నియోజకవర్గ ఎమ్మెల్యే జొల్లె శశికళ విమర్శించారు. ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాల్కొండ నియోజకవర్గానికి విచ్చేసిన కర్ణాటక ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డితో ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం శశికళ మాట్లాడుతూ కార్యకర్తలందరు రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడానికి పాటుపడాలన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంకే గార్డెన్స్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ర్యాడ రవీందర్, నాగులపల్లి రాజేశ్వర్, బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్, మండలా అధ్యక్షులు సంతోష్, నడిపి సాయన్న, రమేష్, నారాయణ రెడ్డి, నర్సయ్య, బీజేపీ నాయకులు తోట చిన్నయ్య నర్సయ్య, శ్రీకాంత్, గణేష్, సత్యనారాయణ, గంగాధర్, పోశెట్టి, నవీన్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శశికళ

ఘనంగా తీజ్ పండుగ

- పాల్గొన్న బాజిరెడ్డి జగన్ మోహన్


తీజ్‌లో మొలకల బుట్టతో పాల్గొన్న బాజిరెడ్డి జగన్మోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని నడిపల్లి తాండలో తీజ్ పండుగ సంబరాల్లో ముఖ్యఅతిథిగా జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు మంచి వరుడు దొరకాలని పెళ్లీడు యువతులు తొమ్మిది రోజుల పాటు నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకతని పేర్కొన్నారు.బోగ్ బండార్‌లో పాల్గొని అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీ మాజీ మండల అధ్యక్షులు శక్కరి కోండ కృష్ణ, గిరిజనులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీలు అందజేత


ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న మంత్రి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలానికి చెందిన పలు కుల సంఘాలకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఇందులో భాగంగా మండలకేంద్రానికి చెందిన నరసింహ స్వామి దేవాలయానికి 5 లక్షలు, బద్దం పెద్ద గురడి సంఘానికి 5 లక్షలు, కృష్ణ యాదవ సంఘానికి 3 లక్షల 50 వేలు, దోంచంద గోనె రెడ్డి సంఘానికి 10 లక్షలు,బట్టాపూర్ పద్మశాలి సంఘానికి 3 లక్షల 50 అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, కుల సంఘాల పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

కరెంటు బిల్లులు పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది

- టీపీసీసీ కార్యదర్శి నాగేష్‌రెడ్డి
- పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మోపాల్

30రూపాయలు ఉన్న కరెంటు బిల్లులు మూడువేలకు పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది టీపీసీసీ కార్యదర్శి నాగేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నర్సింగ్ పల్లి గ్రామంతో తనకు అవినాభావ సంబంధం ఉందని 1995లో తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని ఘట్టమని, సొంత గ్రామమైన ముల్లంగి తర్వాత సొసైటీ పరిధి ఎలక్షన్లో నర్సింగ్‌పల్లి అధిక మెజార్టీతో గెలిపించిందని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఇక్కడ ప్రజలందరూ తనను సొసైటీ చైర్మన్‌గా ఎన్నుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ బిల్లు 30 రూపాయలు ఉంటే దాన్ని ఈరోజు మూడు నుండి నాలుగు వేలు రూపాయలకు పెంచి నిరుపేదలపైన భారం వేస్తున్నారని, అటువంటి ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందుతుందని అన్నారు. దళిత బంధు పథకంలో దాదాపు ఎమ్మెల్యేలు 30శాతం కమిషన్ తీసుకున్న తర్వాతనే వారికి ఇబ్బంది ఇచ్చారని, ఇటువంటి దౌర్భాగ్య ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. ఎలక్షన్ దగ్గర్లో ఉందని రుణమాఫీ చేశారే తప్ప రైతుల మీద ప్రేమతో కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మన తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చింది సోనియమ్మనేనని అన్నారు. కేసీఆర్ కుటుంబం కేవలం రాజకీయ లబ్ధి కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని వాడుకుంటున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆస్తులు చూస్తే ఆయన రాష్ట్రాన్ని ఓంత దోపిడీ చేశారో అర్థమవుతుందని అన్నారు. మంచిప్ప ప్రాజెక్ట్ 300 కోట్లతో కంప్లీట్ అయ్యేదని, కానీ కమిషన్ల కోసమే పైప్ లైన్లు వేసి దానిలో అతిపెద్ద స్కాన్ జరిగిందని విమర్శించారు. చేవెళ్ల సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఎస్సీ డిక్లరేషన్ చేశారని, నిరుపేద ఎస్సీలకు 6 లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కొత్తది ఇస్తే మళ్లీ సంక్షేమ పథకాలు ఇంకా ఎక్కువ మొత్తంలో ఇవ్వాల్సి వస్తుందని జారీ చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని ఆయన అన్నారు. గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ యాదగిరి, పార్టీ మండల అధ్యక్షుడు భూన్నె రవి, మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సాయి కుమార్,గంగ రెడ్డి, కిరణ్, కులస్పుర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న నాగేష్‌రెడ్డి

అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

నవతెలంగాణ-భీంగల్

మడలంలోని పురాణిపేట్ గ్రామశివారులోని పోచమ్మ గుడి వద్ద మహిళ మృతి చెందింది. ఎస్సై హరిబాబు వివరాల ప్రకారం.. కాంబ్లె లక్ష్మి (40)అనే మహిళ కూలీ పనిచేసుకుంటు జీవనం సాగిస్తుండేది. ఆదివారం పోచమ్మ గుడి వద్ద మృతి చెంది ఉందని మృతురాలి బంధువు కాంబ్లె చందు ఇచ్చిన పిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లిరు. కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పారిశుధ్యంతోనే ప్రజల ఆరోగ్యం



- పోసానిపేట్ సర్పంచ్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తే, ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పోసానిపేట సర్పంచ్ మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో తాగునీటి బావులతో పాటు, ప్రతి ఇంటికి బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న మాచారెడ్డి ఎంపీపీ



నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు లోయపల్లి నర్సింగరావుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ ప్రదానం చేశారు. పొలిటికల్, సామాజిక సేవ కార్యక్రమాలు ఎక్కువ చేయడం ద్వారా డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ.. డాక్టరేట్ బిరుదు రావడం సంతోషంగా ఉందన్నారు. తన సేవలు గుర్తించిన ఆ యూనివర్సిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-తాడ్వాయి

పర్యావరణ సమతుల్యంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన గాలి, వాతావరణం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టిందని, వాటి ఫలితాలు కూడా మనకు కనిపిస్తున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్‌తో కలిసి కామారెడ్డి పట్టణం లోని వివిధ నర్సరీలు, రాశీవనంలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. ముందుగా కామారెడ్డి స్వాగత తోరణం వద్ద మీడియన్‌లో ఏర్పాటు చేసిన మొక్కలను, ఏం.బి.ఆర్.నర్సరీ, భవానీనగర్‌లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రహదారుల వెంట గ్యాప్‌లను గుర్తించి 4అడుగులు పొడవున్న



మొక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్

మొక్కలను కర్ర ఊతంతో నాటాలని, మిగతా మొక్కలను అన్ని మున్సిపల్ వార్డులలో, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్‌లో తదితర ప్రాంతాలలో నాటేలా చూడాలన్నారు. నాటిన మొక్కలలో ఏవైనా చనిపోయి ఉంటే వాటి స్థానంలో తిరిగి మొక్కలు నాటాలని సూచించారు.

కిసాన్‌మోర్చా మండల అధ్యక్షునిగా తోట గంగాధర్

నవతెలంగాణ-భీంగల్

కిసాన్‌మోర్చా మండల అధ్యక్షునిగా తోట గంగాధర్‌ను నియమించారు. ఈమేరకు ఆదివారం జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ నియామకపత్రాన్ని అందజేశారు. దేశ ప్రధాని వ్యవసాయ రంగానికి అందజేస్తున్న ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి పార్టీ పటిష్టానికి నిరంతరం కృషి చేస్తానని గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు యోగేశ్వర నర్సయ్య, సంధ్యరాజు, గంగాధర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణములోని బాలుర ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలలో బిఎల్‌ఓలు సేకరిస్తున్న దరఖాస్తులను అదనపు కలెక్టర్. పి. యాదిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

మహిళ జూనియర్ కళాశాలలో...

పట్టణంలోని శాస్త్రి నగర్ మహిళా జూనియర్ కళాశాలలో యువ ఓటర్లకు ఓటింగ్ యంత్రంపై అధికారులు అవగాహన కల్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తొలిసారిగా యువతులకు ఓటు వేసే విధానంపై రెవెన్యూ అధికారులు, కళాబృందం సభ్యుల సహాయంతో ఓటు యంత్రాలపై ఎలా ఓటు వేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్:మండలంలోని పోలింగ్ కేంద్రాలను రెవెన్యూ అధికారులు ఆదివారం పరిశీలించారు. ఎమ్మార్వో ధన్వాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపియన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫామ్-6, 8 దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని నిజాంపూర్ గ్రామంలో ఆర్ ఐ మోహన్ ఫామ్- 6 దరఖాస్తులను స్వీకరించారు. ఫామ్-6 దరఖాస్తులు 99, ఫామ్-8 దరఖాస్తులు 34 వచ్చాయని తెలిపారు.కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సిరికొండ:మండలంలో అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్‌లో భాగంగా ఆదివారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేంద్ర కుమార్ తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువత ఓటు నమోదు చేసుకోకుంటే వెంటనే నమోదు చేసుకోవాలని అన్నారు. బిఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈయన వెంట తహసీల్దార్ రవీందర్ రావు, ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆరై.గంగరాజం, బీఎల్ఓలు సూర్యకళ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:ఈనెల 26, 27, సెప్టెంబర్ 2 , 3 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా ఆదివారం సామాజిక కార్యకర్త పులిసాగర్ ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు ప్రతి ఒక్కరి హక్కు అని, ఎన్నికల సంఘం ప్రకటిం చిన తేదిల్లో ఓటర్ లిస్ట్‌లో తమ పేర్లు తప్పు ఒప్పులు సరి చేసుకునే అవకాశం కల్పించిందని అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవర ణల కోసం ఏం చేయాలనే విషయాలపై బిఎల్‌ఓలకు సైతం అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి అవకాశాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఒక్క ఓటు విలువ ఎంత ఉంటుందో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శివ, రంజిత్, శ్రీకర్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కృష్ణాజీవాడి గ్రామంలో కుమ్మరి వీరాచారి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడంతో వారి కుటుంబానికి మేమున్నామంటూ కృష్ణాజివాడి బీజేపీ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యం కల్పిస్తూ రూ.పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఏనుగు చిన్న గంగారెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామరాజు, కిసాన్ మోర్చా సెక్రెటరీ ఏనుగు సంజీవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ షేర్ బద్దం రమణారెడ్డి, డాక్టర్ సిహెచ్.రాజయ్య, కమ్మరి నాగరాజు సాకలి, సాయిలు, గడిల విజయ్ రావు, రఘుపతిరెడ్డి, బద్దం అనిశ్‌రెడ్డి, గడిల రాజశేఖర్‌రావు, మనోజ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపెద్దలు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లీనరీకి తరలిన మున్నూరు కాపులు



ప్లీనరీకి తరలుతున్న మున్నూర్‌కాపులు

నవతెలంగాణ-బిచ్కుంద

తెలంగాణ రాష్ట్ర మహాసభ అపెక్స్ కమిటీలో భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో నిర్వహించిన మున్నూర్‌కాపు ప్లీనరీ సమావేశానికి జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా మున్నూరు కాపు కులస్తులు తరలివెళ్లారు. ఒకే సంఘం ఒకే కులం అనే నినాదంతో ప్లీనరీ ఏర్పాటు చేయగా అన్నం పెట్టిన రైతన్నలు ఉన్న మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలని ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని, పేద విద్యార్థులకు హాస్టల్ వసతి, జనాభా ప్రాతిపదికన రాజకీయ రంగంలో సుపరిచిత స్థానం పొందేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని మున్నూరు కాపు కులస్తులు తెలిపారు. బండివార్ విజయ్, గడ్డం అరవింద్, మొగులయ్య, చోటా కుంటెల్లప్ప గంగారం, నరహరి, బండిసాయిలు, శ్రీనివాస్, సంజు, గంగాధర్, తోట బాగేందర్, సాయిలు, బాలు ఉన్నారు.

మల్లుపేట్ గ్రామ స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదం

- ఒకరి మృతి

నవతెలంగాణ-సదాశివనగర్



ప్రేమిసింగ్ మృతదేహం

సదాశివనగర్ మండలంలోని మల్లుపేట్ గ్రామ శివారు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం మల్లుపేట్ తాజ్ దాబా వద్ద చోటుచేసుకుంది. సదాశివనగర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేట్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రేమ్‌సింగ్, సందీప్ గాంధారి నుంచి కామారెడ్డి వైపు ద్విచక్రం వాహనంపై కామారెడ్డి వైపు వెళున్నారు. నిజామాబాద్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైకుపై ప్రయాణిస్తున్న ప్రేమిసింగ్ (22) అక్కడిక్కకడే మృతి చెందారు. కాగా మరో వ్యక్తి సందీప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. కాగా స్వల్ప గాయాలైన సందీప్‌ను సైతం చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి లారీ అతివేగమే కారణమని తెలిపారు.

అయోధ్య రామాలయాన్ని సందర్శించిన సాటాపూర్ రామాలయ కమిటీ చైర్మన్

నవతెలంగాణ-రెంజల్

సాతాపూర్ రామాలయ చైర్మన్ లచ్చేవార్ నితీన్ అయోధ్య రామాలయాన్ని సందర్శించారు. అయోధ్య రామాలయాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సాటాపూర్ గ్రామంలో గత 55 సంవత్సరాల కిందట నిర్మించిన పురాతన రామాలయం శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎల్లారెడ్డిలో ఘనంగా తీజ్ వేడుకలు



తీజ్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గిరిజనుల సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాలు ఆదివారం ఎల్లారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘం, బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. తొమ్మిది రోజులుగా యువతులు గోధుమ నారు పెంచారు. అనంతరం బంజారా నాయకులు బంజారా కమిటీ భవనంలో బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్, జగదాంబ మాతకు ప్రత్యేక పూజలు చేసి భోగ్ బండార్ నిర్వహించారు. బంజారా కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా జిల్లా బంజారా సేవ సంఘం అధ్యక్షుడు బాధ్య నాయక్, స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే తీజ్ ఉత్సవాలు అని అన్నారు. శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని చెప్పారు. శ్రావణ మాసంలో వ్యవసాయ పనులు పూర్తి చేసుకున్న తరవాత 9 రోజుల పాటు ఈ తీజ్ పండుగ కుటుంబ సభ్యులందరూ కలిసి ఘనంగా జరుపుకోవడం సంతోషమని తెలిపారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుతూ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉట్టిపడిన గిరిజన సంస్కృతి..

గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలు, పెద్దల ఆశీర్వాదాలు, ఎల్లారెడ్డి మండలంలో పాటు చుట్టూ పక్కల తండాల నుంచి తరలివచ్చిన బంజారాలతో తీజ్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. బంజారా భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీచౌక్ వరకు నిర్వహించారు. యువకులు మహిళలు యువతులు చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి నిలిచాయి. పెళ్లి కానీ యువతులు మొలకెత్తిన గోధుమ బుట్టలు నెత్తిమీద పెట్టుకొని ఊరేగింపు చేశారు. డీజే సౌండ్‌తో నృత్యాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల బంజారా అల్ ఇండియా బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ బాధ్య నాయక్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్ రావు, ఎల్లారెడ్డి అల్ ఇండియా బంజారా సేవ సంఘం మండలాధ్యక్షుడు లింబేస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పవర్ యశ్వంత్ రావు, వైస్ ఎంపీపీ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సర్దార్ నాయక్, ఓంకార్ నాయక్, కనిరం, గోవింద్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, గణేశ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు కేరాఫ్..
పద్మాజివాడి పాఠశాలలు

- పాఠశాల ముందు నిత్యం నీరే..
- విద్యార్థులకు లేని క్రీడాస్థలం
- పట్టించుకునే నాథుడే కరువు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు సమస్యలకు కేరాఫ్‌గా మారాయి. అయినా పట్టించుకునే నాథుడే లేడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఈ పాఠశాలకు సుమారు రెండు, మూడు ఎకరాల స్థలం ఉండేదని, ఆ స్థలంలోనే రెండు పాఠశాలలు నిర్మించారు. అంతవరకు బాగానే ఉన్నా.. మిగతా స్థలం ఆటలకు ఉపయోగించేవారు. కానీ ప్రస్తుతం ఆ ఆట స్థలంలో సర్పంచ్ ప్రకృతివనంను ఏర్పాటు చేశారని ఆరోపించారు. పాఠశాల ముందర ఆటస్థలంలో ప్రకృతి వనం, మురికి నీటితో విద్యార్థులకు ఆడుకునేందుకు ఆట స్థలం లేకుండా పోయిందని విద్యార్థుల తల్లి తండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ పాఠశాల బాలురు కబడ్డీలో మండలంలోనే ప్రథమ బహుమతి సాధించింది. 2023-2024 సంవత్సరం ప్రారంభమై రెండు నెలల వరకూ గణితం బోధించే ఉపాధ్యాయుడు రాకపోవడంతో విద్యార్థులు చదివేది ఎలా అని ప్రశ్నిస్తున్నారు. గత సంవత్సరం కూడా పదవ తరగతిలో గణిత శాస్త్రంలోనే విద్యార్థులు ఫేయిల్ అయినట్టు తెలిపారు.



పాఠశాలల ఎదుట నిలిచిన నీరు

ఈ పాఠశాలలో మోడెగాం, మల్లుపేట్, దగ్గి, తిమ్మోజివాడీ గ్రామాల విద్యార్థులు చదువుకోవడం కోసం వస్తుంటారని తెలిపారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సమావేశానికి సర్పంచ్ హాజరు కాలేదని విద్యార్థుల తల్లితండ్రులు తెలిపారు. ఇలా అయితే పాఠశాల అభివృద్ధి చెందేది ఎలా అని ప్రశ్నిస్తున్నారు. పాఠశాలను తక్షణమే ప్రకృతివనాన్ని పాఠశాల ముందర మురికి లేకుండా చూడాలని తల్లితండ్రులు కోరుతున్నారు. విద్య బోధన సంక్రమంగా చేసి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు అయ్యేటట్టు చూడాలని అన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- బహుజన మహిళా సంఘం

నవతెలంగాణ-తాడ్వాయి

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత స్పష్టం చేశారు. మహిళలకు రక్షణలో కేంద్రంలోని మోదీ బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ కేసీఆర్ సర్కార్ అనుసరిస్తున్న విధానాల వల్లనే మహిళలపై రోజురోజుకు అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పూలే- అంబేద్కర్ కాలనీలో జరిగిన బహుజన మహిళా సంఘం కామారెడ్డి జిల్లా జోనల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యంగా బహుజన శ్రామిక వర్గ మహిళల శ్రమ దోపిడి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆధిపత్య ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

బహుజన మహిళా సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక..



అభివాదం చేస్తున్న నాయకులు

జనరల్ బాడీ సమావేశం అనంతరం కామారెడ్డి జిల్లా బహుజన మహిళా సంఘంను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా గంగామణి, ప్రధాన కార్యదర్శిగా శ్యామల, కోశాధికారిగా మల, ఉపాధ్యక్షురాలిగా అవుసుల లక్ష్మి, సైనాజ్, భారతీ, సహాయ కార్యదర్శిగా స్వప్న, శాంత, రాధా, చంద్రకళ, కార్యవర్గ సభ్యులుగా ముత్తజ్, కమర్, విజయ, లక్ష్మి, మమత, కిష్టమ్మ, విజయ, గంగామణీ తదితరులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-లింగంపేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని కర్ణాటక రాష్ట్రం దవనగిరి జిల్లా హరిహర నియోజకవర్గం ఎమ్మెల్యే బీపీ హరీష్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలం సమీపంలోని లింగంపల్లి గ్రామం వద్ద డీపీఎల్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ప్రవస్ యోజన వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రావస్ యోజన వర్క్‌షాప్‌లో భాగంగా చివరి రోజు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వెయ్యికి పైగా బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. డీపీఎల్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రహవా యోజన వర్క్‌షాప్‌ను ఆయన కార్యకర్తలతో ఉద్దేశించి మాట్లాడారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎనిమిది రోజులపాటు మండలాల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించామని, కష్టపడే కార్యకర్తలు బలంగా ఉన్నారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డిలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. దేశ ప్రజలందరూ తెలంగాణ ప్రజలందరూ మోడీ పాలనపై ఆసక్తి చూపుతున్నారన్నారు. తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలు గెలిచి అధికారంలోకి వస్తావని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ముద్ర ప్రధానమంత్రి రోజ్గార్ యోజన ఎన్నో సంక్షేమ పథకాలు వైపు ప్రజలు ఆసక్తితో చూపుతున్నారని తెలిపారు. నేటికీ పేదలకు డబుల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్

బెడ్ రూములు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ఉద్యోగులకు ఉద్యోగాలు లేవన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు కేవలం కార్యకర్తలకే వర్తిస్తున్నాయని, నిరుపేదలకు అందడం లేదని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటి కాదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మర్రి రామ్‌రెడ్డి, పైలా కృష్ణారెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైండ్ల పోశన్న, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోతంగల్ కిషన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపురెడ్డి, ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, రాష్ట్ర నాయకులు మహారాజుల మురళి, జిల్లా నాయకులు బొల్లారం సాయిలు, బీజేపీ మండలాధ్యక్షులు దత్తు రాములు, జిల్లా నాయకులు కురుమ సాయిబాబా, రామచందర్, పోశెట్టి, ఆయా మండలాల అధ్యక్షులు, బీజేవైఎం అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన పెరిక సంఘం నాయకులు




తరలివెళ్తున్న పెరిక సంఘం నాయకులు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం హైదరాబాద్‌లోని కోకాపేటలో పెరిక కుల సంఘం వారి ఆత్మగౌరవ భవనం నిర్మించడానికి ఆదివారం భూమిపూజ చేస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా పెరిక కుల సంఘాల నాయకులు భూమిపూజ కార్యక్రమానికి తరలివెళ్లారు. సాలూర మండలం నుంచి పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దే రాజేశ్వర్ ఆధ్వర్యంలో సంఘం ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. హైదరాబాద్ వెళ్ళిన వారిలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు, పెరికి సంఘం ముఖ్య ప్రతినిధి ఇల్తెపు శంకర్, కన్నే సాయిలు, కేజీ గంగారం, రవి, ఎల్మదత్తు, బచ్చు సాయిలు, పోశెట్టి, ఇల్తెపు సాయన్న, సంగు, సుభాష్ ముట్టెన్, శివయ్య తదితరులున్నారు.

రక్తదానానికి అంగవైకల్యం అడ్డు కాదు



ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

రక్తదానానికి అంగవైకల్యం అడ్డు కాదని సర్పంచ్ తుమ్మలపల్లి ధనలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఇండియన్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని గ్రామ యువత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 26 మంది రక్తదానం చేసినట్లు ఐఆర్‌సీఎస్ మండల అధ్యక్షులు బొల్లు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. రక్తదానానికి అంగవైకల్యం అడ్డు కాదని, గ్రామానికి చెందిన చెట్కూరి సాయిలు బెస్త చింతల సాయిలు ఇద్దరు వికలాంగులు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. వారితోపాటు తుమ్మలపల్లి సంధ్య అనే మహిళ రక్తదానం చేసింది. వారిని సర్పంచ్ తుమ్మలపల్లి ధనలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వారికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గ్రామాలలో రక్తదానం చేయడంపై ఉన్న అపోహలను తొలగిస్తూ తాము సైతం రక్తదాతలం అవుతామంటూ ముందుకు వచ్చిన గ్రామ యువకులను రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అభినందించారు. కార్యక్రమంలో దీక్షిత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సంతోష్ కుమార్, ఓంకార్, బసంత్, రవి, మంగలి అంజయ్య, భరిడి వెంకటేష్, శ్రావణ్‌కుమార్ గౌడ్, ప్రసాద్‌గౌడ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రమోద్, అమర్ పాల్గొన్నారు.